స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మన లో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పారబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్' (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిపైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమర్షియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999-49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ ఆవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999-64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో
తెలంగాణ భేష్
మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాల తోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇండో-బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24-26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హాసెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టి నట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.

టోటల్‌ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్‌టీపీసీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

ఎస్ఐపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

చొప్పదండి, నవంబర్ 26 : చొప్పదండి ఎస్ఐ అనూష తీరుపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు పట్టణానికి చెందిన కల్లెపల్లి శారద ఒక ప్రకటనలో తెలిపింది. తమ ఇంటి పక్కన ఉన్న స్థలం గొడవ విషయంలో ఎదుటివారికి అండగా ఉండి తమపై తప్పుడు కేసులు పెట్టడం వల్ల తన భర్త కల్లెపెల్లి ఆనంద్ మనస్తాపం చెంది ఈ నెల 16న చొప్పదండి పోలీస్ స్టేషన్ ఆవరణలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని వాపోయింది. ప్రస్తుతం కరీంనగర్‌లో చికిత్స పొందుతున్నానడి, అతనికి ఏమన్నా అయితే తాను, తన ఇద్దరు ఆడపిల్లలు, కొడుకు అందరం అనాథలయ్యేవాళ్లమని ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త ఆత్మహత్యాత్నానికి కారకులైన చొప్పదండి ఎస్ఐ అనూష, తమ ఇబ్బందులు పెట్టిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు శారద తెలిపింది.

అట్టహాసంగా 'ఎతినిక్ డే'

వేడుకల్లో పాల్గొన్న వీసీ, విద్యార్థులు, అధ్యాపకులు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 26 : శాతవాహన విశ్వవిద్యాలయం కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో మంగళవారం ఎతినిక్ డే వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఎస్‌యూ వీసీ ఉమేశ్ కుమార్ సతీసమేతంగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమని, అంతరించి పోతున్న కళలకు ఇలాంటి కార్యక్రమాలు జీవం పోస్తాయని చెప్పారు. అంతకముందు విద్యార్థులు బోనాలు, పల్లకీతో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం 200 రకాల సాంప్రదాయ వంటలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వరప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికాంత్, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ మనోహర్, అధ్యాపకులు డాక్టర్ తిరుపతి, డాక్టర్ కృష్ణకుమార్, డాక్టర్ మనోజ్, డాక్టర్ నరేశ్, డాక్టర్ పరశురాములు పాల్గొన్నారు.

చిట్‌ఫండ్స్‌పై చర్యలు తీసుకోవాలి

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 26 : సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన చొప్పరి లక్ష్మికి చెందిన రూ.4 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ తీసుకొని, తిరిగి చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కపిల్ చిట్ ఫండ్స్‌పై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల ఐలేశ్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ విషయంపై కరీంనగర్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బాధితులకి రావాల్సిన డిపాజిట్ డబ్బులు వడ్డీతో కలిపి ఇప్పించాలని అధికారులను కోరారు. లేకుంటే సంస్థ కార్యాలయం ఎదుట రీలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

ఎమ్మెల్సీగా గెలవాలని ముడుపు

చొప్పదండి, నవంబర్ 26 : ట్రస్మా రాష్ట్ర నాయకుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న యాదగిరి శేఖర్‌రావు గెలవాలని చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ట్రస్మా రాష్ట్ర నాయకుడు పుల్యాల లక్ష్మిరెడ్డి అమ్మవారికి ముడుపు కట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమారులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల కోరిక మేరకు ముడుపు కట్టి అమ్మవారి సన్నిధానంలో ఉంచారు.

కేడీసీసీబీకి జాతీయ స్థాయి అవార్డు ప్రదానం

ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కేడీసీసీబీ సీఈఓ సత్యనారాయణరావు, పక్కన చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

కరీంనగర్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : కరీంనగర్ కేంద్ర సహకార బ్యాంకుకు జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు దక్కింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ సహకార సదస్సులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, సహకార శాఖ మంత్రి, కృష్ణపాల్, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహల్, ఇఫ్కో చైర్మన్, సహకార శాఖ కార్యదర్శి దిలీప్ సంఘానియా చేతుల మీదుగా బ్యాంక్ చైర్మన్, నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, సీఈఓ ఎన్ సత్యనారాయణ రావు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు, సహకార సంఘాల అధ్యక్షులు, ఉద్యోగులు బ్యాంకు పాలక వర్గం సమష్టి కృషి ఫలితంగానే తమ బ్యాంకుకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు వచ్చిందని తెలిపారు. గత తొమ్మిదేళ్లుగా వరుసగా ఈ అవార్డులు సాధిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యక్షుడు పింగిలి రమేశ్, సీనియర్ సభ్యుడు ఉచ్చిడి మోహన్‌రెడ్డి తోపాటు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న శాసనమండలి ఉపాధ్యక్షుడు బండ ప్రకాశ్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు సుంకె, రసమయి, తదితరులు

పోలీస్ కిష్టయ్య వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణచౌక్, నవంబర్ 26 : తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న నిర్వహించనున్న పోలీసు కిష్టయ్య ముదిరాజ్ 15 వర్ధంతి సభ పోస్టర్‌ను ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం శాసన మండలి ఉపాధ్యక్షుడు బండ ప్రకాశ్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, నాయకులు భూమేశ్ పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్‌దే ప్రముఖ పాత్ర

- మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్
- కిమ్స్‌లో కేక్ మిక్సింగ్ వేడుకలు

కేక్ మిక్సింగ్ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ తదితరులు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 26 : ప్రపంచ స్థాయిలో టూరిజం అభివృద్ధి దశలో కొనసాగుతున్నదని, హోటల్ మేనేజ్‌మెంట్ రంగమే ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని కిమ్స్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో జరిగిన డ్రైఫ్రూట్స్ కేక్ మిక్సింగ్ వేడుకలో ఆమె పాల్గొని మాట్లాడారు. విశిష్ట అతిథిగా కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేర్యాల రవీందర్ రావు మాట్లాడుతూ, ప్రపంచ నలుమూలలకు ఎక్కడికి వెళ్లినా టూరిస్టుల అభిరుచులకు తగినట్టుగా హోటల్ రంగం వారికి సకల సౌకర్యాలు అందిస్తుందన్నారు. ఈ రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. కిమ్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు మాట్లాడుతూ, టూరిజం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని హోటల్ మేనేజిమెంట్ రంగంలో మెళకువలు నెర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ శాలిని, పిన్సిపాళ్లు అనూశ్ రెడ్డి, అర్జున్ రావు, అధ్యాపకులు గౌతమ్, యశ్వంత్, సతీష్, అజయ్, చంద్రకళ పాల్గొన్నారు.

రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రద్దు

శంకరపట్నం, నవంబర్ 26 : ఇటీవల ఏర్పడిన రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రద్దైంది. ఈ మేరకు రాష్ట్ర, జిల్లా కమిటీల సభ్యులు రాజీనామా చేశారు. ఇటీవల రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లో విభేదాల కారణంగా పాత అసోసియేషన్ నుంచి విడిపడి కొత్తగా రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. అయితే, స్వల్ప వ్యవధిలోనే రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌ను రద్దు పరిచారు. ఈ మేరకు ఈ నెల 25న తమ పదవులకు రాజీనామా చేసినట్లు జిల్లా అధ్యక్షుడు తనుకు సురేశ్ వెల్లడించారు. పూర్వ కమిటీ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గంపా నాగేందర్‌కు తమ రాజీనామా పత్రాలను అందజేసిట్లు తెలిపారు. ఇకనుంచి పాత కమిటీ సారథ్యంలోనే పని చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

తెలంగాణచౌక్, నవంబర్ 26 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని ఆరోపిస్తూ సీఐటీయూ నాయకుడు ఎడ్ల రమేశ్ ఆధ్వర్యంలో పలు వామపక్షాల, ప్రజా, రైతుల సంఘాల నాయకులు మంగళవారం స్థానిక తెలంగాణ చౌక్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమను అడ్డుకోవడం రాజ్యాంగ కల్పించిన హక్కులను హరించడమేనని ఆరోపించారు. నిరసనలో నాయకులు మిల్కూరు వాసుదేవ రెడ్డి, బుచ్చన్న, సృజన్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

రామడుగు, నవంబర్26 : ఈ నెల 24న సిరిసిల్లలోని రైజింగ్‌సన్స్ స్పోర్ట్స్ ఫిట్‌నెస్ అకాడమీలో ఉమ్మడి జిల్లాస్థాయి జూనియర్స్(19) విభాగంలో బాలురు, బాలికల టోర్నమెంట్, ఎంపిక పోటీల్లో రామడుగు మండలానికి చెందిన ఏడుగురు షూటర్స్ ద్వితీయస్థానం కైవసం చేసుకోగా, వీరిని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ మంగళవారం అభినందించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మాజీ వార్డు సభ్యుడు ఎండీ మోయిజ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు శాలువా కప్పి సన్మానించారు. ఇక్కడ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్, కార్యదర్శి ప్రభాకర్, జాతీయస్థాయి క్రీడాకారుడు దిలీప్, పాఠశాల హెచ్ఎం పద్మజ, పీడీ రూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వీణవంక, నవంబర్ 26 : డిసెంబర్ 1న జరిగే 'హలోమాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన'కు సంబంధించిన పోస్టర్‌ను మండల కేంద్రంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాళ్ల వెంకన్న, స్థానిక నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఇక్కడ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా అధ్యక్షుడు శంకరయ్య, ఆయా మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

SUPER HIT... నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

ముల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00 | తారకరామ - ఇనిమల్ క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
రాజధాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30 | శ్రీరమణ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15 | ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.00,6.00
ఆరాధన - తార్నక 11.00,2.00,6.00,9.00 | AMB ఎఎంబి పివిఆర్-గచ్చిబౌలి 9.45,4.05,7.10,10.25
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,6.00 | అమీర్‌పేట్ 10.10,1.10,7.40,10.30
మహలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45 | లక్ష్మీకళ పిపీపీడ్ - మూసాపేట్ 11.15,6.30PM
PVR ప్రసాద్ - ఎస్.డీ.ఓ.గ్యాక్స్ 11.55,5.35,10.45 | అశోక - మైలార్‌దేవ్‌పల్లి 9.50,1.15,7.30,10.55
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM | ఎఎంఆర్ సినిమాస్ ఎ/సి - మౌలాలి 10.00,1.10,4.30,7.45,9.45,11.00
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,11.05PM | మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.15,10.15PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.40 | మూవీటైమ్ ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 4.30PM
PVR సెకెక్ మాల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05 | మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.45,7.15 PM
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10 | ASIAN ఎంకెఎ్ - ఉప్పల్ 10.25,1.30,4.40,7.45,10.30
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM | ASIAN పీపీ పేర్ల్ - ఉప్పల్ 10.30,1.40,4.30,7.40,10.50
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00 | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.20,1.30,4.35,7.40,10.35
PVR పివ్రవ్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,4.45,1.15 | G2 జీపీఆర్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.05,7.45,11.10 | ASIAN రాశిక - కాప్రా 1.35,4.40,7.45,11.00
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,8.00,11.10 | పీవీఆర్ ఐనాక్స్ - కొంపల్లి 10.20,1.20,4.35,7.40,10.45
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,10.50PM | మురళీ పిసినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 4.10,10.50 PM
Cinepolis భారత్ మాల్ - కూకట్‌పల్లి 10.40,1.55,4.30,11.20 | మురళీ పిసినిమాస్ - చంద్రానగర్ 4.10,7.30PM
Cinepolis KAISER CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.40,1.05 | మంత్రామాల్ - అత్తాపూర్ 4.40,11.10PM
Cinepolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.00,4.45,11.10PM | శుభ ఎ/సి - శాలిబండ 4.00PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.05,7.35 PM | రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి 4.50,10.50
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి 10.05,1.30,7.25,10.50 | ల